## ఘనంగా వైయస్సార్ పార్టీ ఆవిష్కరణ దినోత్సవం



బంగారుపాళ్యం, మార్చి 12, మనం న్యూస్ : బంగారుపాళ్యం మండలం బోడబండ్ల పంచాయితీ నందు స్థానిక శాసనసభ సభ్యులు డా. ఎమ్మెస్ . బాబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సంబరాలు చేసుకొన్నారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే ఎం ఎస్ బాబు కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్రలు, కుతంత్రాలకు ఎదురొడ్డి రాజన్న రాజ్యమే లక్ష్యంగా ప్రజా సంక్షేమం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్భవించిందని సంక్షేమ పాలన అందిస్తూ ప్రతిపక్షాల కుట్రలను, సవాళ్ళని అదిగమిస్తూ బడుగు బలహీన వర్గాలకి రాజ్యాధికారం కల్పిస్తూ నేటితో 12 వసంతాలు పూర్తి చేసుకొని 13వ వసంతంలోకి అడుగెడుతున్న సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి మరియు జిల్లా పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి కి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు శుభకాంక్షలు తెలియజేసారు. మరో 30 సంవత్సరాలపాటు ఇదే సంక్షేమ పాలన కొనసాగాలని ఆకాంక్షిస్తున్న అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ నారే సోమశేఖర్, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మోగిలేశ్వర్, ఎంపిటిసి హరి ,శరత్ రెడ్డి ,అన్ను, ప్రభు నాయుడు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి,జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ మహేంద్ర ,తోట శ్రీహరి, మండల బిసి సెల్ అధ్యక్షులు దొరస్వామి, మంజునాథ్, మునీంద్ర ,శేఖర్ ,రమణ, ధరణి ,నవీన్ ,కృష్ణమూర్తి, ప్రభాకర్ రెడ్డి, భాస్కర, నాయకులు, కార్యకర్తలు జై జగన్ నినాదాలతో స్థానిక నాయకులు హోరెత్తించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాట్లు స్వరం సిద్ధం

### -ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు చర్యలు..

### -తహశీల్దార్, ఎంపీడీఓ



బంగారు పాల్యం, మార్చి 12, మనం న్యూస్ : ఈనెల 13వ తేదీ సోమవారం జరుగునున్న ప్రకాశం. నెల్లూరు. చిత్తూరు. పట్టు భద్రల ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల పోలింగ్ కేంద్రం జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల బంగారుపాళ్యం నందు ఏర్పాటు పూర్తి అయ్యాయని. ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టామని బంగారు పాలెం మండల తాసిల్దార్ బెన్ రాజ్. ఇన్చార్జి ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి.. బంగారుపాలెం మండలం సిఐ నరసింహారెడ్డి. ఎస్సు మల్లికార్జునెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆదివారం మాట్లాడుతూ పట్టుభద్రుడు. ఉపాధ్యాయులు ఓటర్లు ఉన్నాయని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పట్టుభద్రులు. ఉపాధ్యాయులు పోలింగ్ కేంద్రానికి వచ్చేటపుడు ఎమ్మెల్సీ ఓటు లిస్టు తో పాటు. ఓట ర కార్డు. ఆధారు. డ్రైవింగ్ లైసెన్సు. పాన్ కార్డు. ఏదో ఒకటి గుర్తింపు కార్డు కచ్చితంగా తీసుకొని రావాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి సెల్ ఫోను. పెన్. ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాస్యనియం సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పట్టుబత్రులు. ఉపాధ్యాయులు ప్రతి ఒకరు తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు. వీఆర్ఏలు. మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు వితరణ



చంద్రగిరి, మార్చి 12, మనం న్యూస్ : సత్య ప్రమానాలకు కొలువైన చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలాస్థాన ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు వితరణ చేశారు. ఆదివారం కాణిపాకం అమ్మనమ్మ రూ 1,05,116/లు పాలక మండలి చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. దాతలకు అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి మెంబర్ వేమారెడ్డి, పాల్గొన్నారు.

## మార్చి 13 న జిల్లా కేంద్రంలో స్పందన కార్యక్రమం రద్దు: జిల్లా కలెక్టర్

చిత్తూరు, మార్చి 12, మనం న్యూస్: ప్రకాశం -నెల్లూరు- చిత్తూరు పట్టభద్రుల ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మార్చి 13న జిల్లా సచివాలయంలో జరుగు స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు, ఈ విషయాన్ని గమ నించి జిల్లా నలు మూలల నుండి తమ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా కేంద్రానికి వ్యయ ప్రయాసలకు ఓర్చి అర్జీదారులు రావద్దని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తి

### -సంబరాలు చేసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



తిరుపతి, మార్చి 12, మనం న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 13వ వసంతం లో అడుగుపెట్టిన నేపద్యంలో ఆదివారం నాడు తిరుపతి లోని తన క్యాంప్ కార్యాలయం లో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి, పార్టీ జండా ఆవిష్కరించిన రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. అనంతరం పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసిన మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు. కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్సీ శ్రీ సిపాయి సుబ్రమణ్యం, టిటిడి పాలకమండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, వైఎస్ఆర్సిపి నాయకులు ఎం.ఆర్.సి రెడ్డి, తదితరులు.

# నేడు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**-నిర్భయంగా ఓటు హక్కు వినియోగానికి అన్నిచర్యలు చేపట్టాం**

**-పోలింగ్ సమయం ఉదయం 8.00 గంటల నుండి సా 4.00 వరకు**

**-జిల్లాలోని 4 రెవెన్యూ డివిజన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రి పంపిణీ పూర్తి**

**-దొంగ ఓటు వేయడానికి ప్రయత్నించినా, వేసినా చర్యలు తప్పవు**

**-ఓటరు సిల్ప్ తో పాటు ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరి : జిల్లా కలెక్టర్**



తిరుపతిటౌన్, మార్చి 12, మనం న్యూస్: ఎం.ఎల్.సి. పట్టబద్రుల, ఉపాద్యాయ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, జిల్లాలోని జిల్లాలోని 4 రెవెన్యూ డివిజన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రి పంపిణీ పూర్తి చేసినట్లు , నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక శ్రీపద్మావతి మహిళా డిగ్రీ మరియు పిజి కళాశాల బ్లాక్ 1 లో పోలింగ్ సామగ్రి పంపిణీ విధానం పరిశీలించి జాగ్రత్తలు సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి.ఓ., ఏపిఓలు, ఇతర పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో చెక్ లిస్టు జాగ్రత్తగా మేరకు సరిచూసుకోవాలి బ్యాలెట్ బ్యాక్స్ , పేపర్ సీఎల్ , బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్లు ఇప్పటికే పూర్తిగా పరిశీలించాము, అయిన తప్పనిసరి ప్రతి సీరియల్ చెక్ చేసుకోవాలి , పి.ఓ.డైరీ. , పోలింగ్ నిర్వహణలో పూరించాల్సిన ఫారమ్స్ , ఓటరు వేలికి వేయనున్న గుర్తింపు ఇంక్ , ఓటరు ఓటు వేయడానికి వైలెట్ స్కెచ్ పెన్ , వంటివి తీసుకు వెళ్ళాలని , పోలింగ్ విధులు కేటాయించిన వారు నేటి రాత్రి పోలింగ్ కేంద్రాల్లో బసచేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు, ప్రతి పోలింగ్ కేంద్రాన్ని రాష్ట్ర ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారి ,జిల్లా ఎన్నికల అధికారి వీక్షించే విధంగా ఏర్పాటు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ కు అనుసందానం చేశామని అన్నారు. పోలింగ్ రోజు తేది.13 న సోమవారం ఉదయం 6.00 గంటలకు అందరు సిద్దంగా వుండి , 7.00 గంటలకు అభ్యర్థి లెటర్ ఆధారంగా పోలింగ్ ఏజెంట్ల పాసుల జారీ , 7.30 గంటలకు ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ సీల్ , పోలింగ్ ప్రక్రియ డిక్లరేషన్ చదివి 8.00 గంటలకు ఓటింగ్ కు అనుమతి ఇవ్వాలి , బ్యాలెట్ ఓటింగ్ విధానం ఆలస్యం కారాదని ఎన్నికల కమిషన్ రెండు ఓటింగ్ కంపార్ట్ మెంట్లు అనుమతి మేరకు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎ.ఎస్.డి.లిస్టు పి.ఓ.లవద్ద అందుబాటులో వుంది ఓటింగ్ సమయంలో వారి గుర్తింపు ఆధారాలు క్షుణ్ణంగా పరిశీలించి అనుమతించాలి, బ్యాలెట్ కౌంటర్ పేపర్ లో సంతకంతో వీరి వేలిముద్రలు తప్పనిసరి అన్నారు. దొంగ ఓటు కు ప్రయత్నిస్తే వెంటనే పి.ఓ. అక్కడే వున్న పోలీసులకు కంప్లైంట్ ఫారం నింపి అప్పగించాలి అన్నారు. పోలింగ్ అనతరం బ్యాలెట్ సీలింగ్ ఏజెంట్ల సమక్షంలో పూర్తిచేసి సంబందిత డివిజన్ కేంద్రం మధ్యంతర స్ట్రాంగ్ రూమ్ పి.ఓ., ఎపిఒ లు పి.ఓ. డైరీ, ఇతర ఫారమ్స్ అప్పజెప్పాల్సి ఉంటుందని వివరించారు. ఆపై పోలిస్ బందోబస్త్ తో , ఏజెంట్ల కూడా బ్యాలెట్ బాక్సుల చిత్తూరు ప్రధాన స్ట్రాంగ్ రూమ్ కు



తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి మైక్రో అబ్జర్వర్లు ఏర్పాటు, వారు పోలింగ్ రోజు రిపోర్ట్ ఎన్నికల పరిశీలకులకు అందిస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి కనకనరసా రెడ్డి , నగరపాలక అసిస్టెంట్ కమిషనర్ పోలింగ్ సునీత , శిక్షణ కు నియమించిన రిటైర్ జెసి చంద్రమౌళి , విధులు కేటాయించిన పి.ఓ., ఎపిఒ లు, పోలింగ్ సిబ్బంది , అధికారులు వున్నారు.

తిరుపతి జిల్లా పట్టభద్రులు – ఉపాధ్యాయ ఓటర్ల వివరాలు :

1. గూడూరు డివిజన్ డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ కేంద్రం :జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాటశాల పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు 11, ఓటర్లు 18,761ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు 8, ఓటర్లు 1345
2. సూళ్ళూరుపేట డివిజన్, డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ కేంద్రం : ప్రభుత్వ జూనియర్ కళాశాల పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు 11, ఓటర్లు 15,238ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు 9, ఓటర్లు 893
3.శ్రీకాళహస్తి డివిజన్, డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ కేంద్రం : స్కిట్ కళాశాల పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు 11, ఓటర్లు 15,043 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు 8, ఓటర్లు 811
4.తిరుపతి డివిజన్, శ్రీపద్మావతి మహిళల డిగ్రీ మరియు పి.జి.కళాశాల పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు 29, ఓటర్లు 37,899 ,ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు 12, ఓటర్లు 3083, తిరుపతి జిల్లా మొత్తం పట్టభద్రుల ఓటర్లు: 86,941 , మొత్తం ఉపాధ్యాయ ఓటర్లు:6132







## ఎమ్మెల్యే అయినా బస్టాండు భాష మార్చుకోరా

### నారా లోకేష్‌పై విమర్శలు తిప్పికొట్టిన ఆర్జే వెంకటేష్




మదనపల్లి, మార్చి 12, మనం న్యూస్: ప్రజా ప్రతినిధిగా వుండి బస్టాండు బాషా మాట్లాడడం ఎమ్మెల్యే నవాజ్ బాషకు తగదని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నిమ్మనపల్లె సర్కిల్ వద్ద టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆర్జే వెంకటేష్ తోపాటు విజయ మ్మ, నవీన్ చౌదరి, గణేష్ బాబు, మల్లికార్జున, రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీగా, టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి హోదాలో నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నాడని వివరించారు. ఎమ్మెల్యే నవాజ్ బాష చేసి విమర్శలకు దీటుగా స్పందించారు. అభివృద్ధి విస్మరించి నియంత పాలన సాగిస్తున్నావని మండిపడ్డారు. డి.యన్.ఏ గురించి మాట్లాడేముందు వాళ్ల డి.యన్.ఏ ఏమిటో తెలుసుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యే స్థాయిని మరచిమాట్లాడి తన పరువును తీసుకోవద్దని అన్నారు. మీ తండ్రి కూడా జట్కా తొలేవారనే ప్రచారం వున్న మాకు సంస్కారం వుంది కాబట్టి వ్యక్తి గత విమర్శలు చేయడం లేదన్నారు. రోడ్ల అభివృద్ధి ఎది అని ప్రశ్నించారు. మదనపల్లె చెంబకురు, నిమ్మనపల్లె రోడ్డు నాలుగెళ్లగా వేయలేదన్నారు. షాదీమహాల్, పది శాతం నిధులతో తాగునీటి సమస్య తీరే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు పూర్తి చేయించలేరా అని ప్రశ్నించారు. వార్డులో పర్యటించే సమయంలో ఇంటి బిల్లు కోసం అడిగన మహిళ ఇంటి పట్టా తీసుకెళ్లడం, 33 వార్డులో రోడ్డు అడిగితే చేనేత కుటుంబ సభ్యుని కుటుంబాన్ని స్టేషనులో పెట్టించిన ఘనత నీదే అన్నారు. అమ్మ మున్సిపల్ చైయిర్ పర్సన్ నారా లోకేష్ పాదయాత్ర యుగళగీతం కాదు తల్లి యువగళం ఇది కూడా తెలియకుండా మాట్లాడటం నీకే చెల్లిందన్నారు. చివరలో ప్రజాప్రతినిధుల చిలక్కోట్టుడు అంటూ కామెంట్ చేశారు.

## పుష్పవాహణం పై శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి



రామసముద్రం, మార్చి 12, మనం న్యూస్:పుష్ప వాహనం పై ఊరేగిన శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి. మండలంలోని చెంబకూరు పంచాయితీ లో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం పుష్పపల్లకి పై స్వామి వారు ఊరేగారు. ఈ కార్యక్రమంలో సంప్రదాయ వాయిద్యాలతో, సన్నాయి, నాగస్వరాలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని,కోదండ రాముల వారి సంగం వారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు, భక్తాదులు పాల్గొన్నారు. అలాగే భక్తాదులకు అన్నదాన కార్యక్రమంకూడా నిర్వహించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు సర్వం సిద్ధం

**-ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు చర్యలు**

**-తహశీల్దార్ సుశీల, ఎంపీడీవో నిర్మలాదేవి**




ఐరాల, మార్చి 12, మనం న్యూస్: 13వ తేదీ సోమవారం జరగనున్న ప్రకాశం/నెల్లూరు/చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల పోలింగ్ కేంద్రం జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల ఐరాల నందు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టామని తాహసిల్దార్ సుశీల, ఎంపీడీవో నిర్మలా దేవి తెలిపారు.

ఐరాల మండలంలో పట్టభద్రులు 1916, ఉపాధ్యాయులు 131 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు పోలింగ్ కేంద్రానికి వచ్చేటప్పుడు ఎమ్మెల్సీ ఓటు స్లిప్ తో పాటు , ఓటరు కార్డు/ఆధార్/డ్రైవింగ్ లైసెన్స్/పాన్ కార్డు ఏదో ఒకటి గుర్తింపు కార్డు ఖచ్చితంగా తీసుకొని రావాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి సెల్ ఫోన్లు, పెన్, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పట్టబద్రులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్ఏ లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీగా ఏర్పాట్లు

### -ఎస్ఐ రవీంద్ర బాబు



రామసముద్రం ,మార్చి 12, మనం న్యూస్: రామసముద్రం మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ హైస్కూల్ నందు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహించేందుకు అధికారి యంత్రాంగం ఆదివారం ఏర్పాట్లను పూర్తి చేసింది. మండలంలో గ్రాడ్యుయేట్ ఓట్లు 1036 మంది ఉండగా ఎంప్లాయిస్వి 19 ఓట్లు ఉన్నాయి.తహసిల్దార్ దైవరాజన్ మాట్లాడుతూ ఓటు అనేది భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు.ఎస్ఐ రవీంద్రబాబు మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ సమీపన 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలింగ్ స్టేషన్ సమీపాన దుకాణాలు, టీ షాప్ లు తెరవరాదని తెలిపారు.అలాగే ప్రజలు గుంపులు గుంపులుగా ఉండరాదని తెలిపారు.అలా అతిక్రమించినచో కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

# పట్టభద్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ సమాయత్తం

**– జిల్లా ఎస్పీపీ.పరమేశ్వర రెడ్డి ఐపీఎస్**



తిరుపతి, మార్చి 12, మనం న్యూస్: జిల్లాలో ఉపాధ్యాయ పట్టభద్ర ఎమ్మెల్సీ శాసన మండలి ఎన్నికలు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేల పటిష్టమైన చర్యలు తీసుకున్నాము. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఆదివారం శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల యందు పట్టభద్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వర్తించే పోలీస్ శాఖ సిబ్బంది, అధికార యంత్రాంగానికి జిల్లా ఎస్పీ పీ. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పీ. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం నుండి సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు వరకు పోలీస్ వారికీ కేటాయించిన పోలింగ్ బూత్ లు పూర్తిగా మన అధీనంలోనే ఉండాలని పోలింగ్ బూత్ వద్ద విధులు నిర్వర్తించే సిబ్బందికి బాధ్యతలను వివరించారు. ఎన్నికల నిభందనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎన్నికల నిభందనలు ఉల్లఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాసన మండలి ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత పోలింగ్ జరిగేలా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసామని రాజకీయ పక్షాల నాయకులు, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా రెచ్చగొట్టే విధంగా వాక్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం వంటివి చేయరాదన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా సోషల్ మీడియా నందు పోస్ట్ లు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా 138 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి అందులో 9 అత్యంత సమస్యాత్మకమైన కేంద్రాలు 66 సమస్యాత్మకమైన కేంద్రాలు 78 సాధారణ పోలింగ్ కేంద్రాలుగా ఎన్నికల సంఘం వారు గుర్తించి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎన్నికల నిర్వహణ సజావుగా, సమర్థవంతంగా నిర్వహించుటకు 37 మొబైల్ రూట్ పార్టీలను ఎస్ఐ ఇన్చార్జిగా, 24 స్ట్రైకింగ్ ఫోర్స్ సిఐ ఇన్చార్జిగా, 7 స్పెషల్ ట్రైనింగ్ ఫోర్స్ డిఎస్పీ ఇన్చార్జిగా, 4 ఫ్లయింగ్ స్క్వాడ్ లు ఎంసిసి టీమ్స్ అదనపు ఎస్పీలు ఇన్చార్జిలుగా నియమించడం జరిగింది. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నాటినుండి జిల్లా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులను ఏర్పాటుచేసి నిరంతరం వాహనాల తనిఖీ చేస్తూ ఎలాంటి అక్రమ రవాణ మరియు ఎలాంటి ఘటనలు జరగకుండా అరికట్టడం జరుగుతుందన్నారు. అలాగే 2 క్విక్ రెస్పాన్స్ టీం లను స్పెషల్ పార్టీ సిబ్బందితో ఏఆర్ డి.ఎస్.పి ల వారి ఆధ్వర్యంలో పూర్తి రైట్ గేర్ ఎక్విప్మెంట్ కలిగి ఉండి రెండు అత్యంత సమస్యాత్మక పోలింగ్ బూత్ ల వద్ద నియమించడం జరిగిందన్నారు. రెవెన్యూ రూట్స్ మాత్రమే కాకుండా అదనంగా పోలీస్ రూట్ మొబైల్ పార్టీలను కూడా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నామన్నారు. ఎట్టి పరిస్థితులలో కూడా పోలీస్ సిబ్బంది పోలింగ్ బూత్ లోపలికి వెళ్ళరాదు. పిఓ, ఏపిఓ వారు పిలిస్తేనే పోలింగ్ బూత్ లోపలికి వెళ్లాలి, పోలింగ్ బూత్ బయట బ్యారికేడ్ లు, క్యూ లైన్ సిస్టంను సరిపడే విధంగా ఏర్పాటు చేయించుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 200 మీటర్ల పరిధి వరకు పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 సెక్షన్ 144 సి.ఆర్.పి.సి. అమలులో ఉంటుంది దయచేసి ఓటర్లు ఎవ్వరూ గుంపులు గుంపులుగా ఉండరాదని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పోలింగ్ స్టేషన్ బయట ఏదైనా అనుకోని ఘటనలు జరిగినప్పుడు పోలీస్ వారు ఎట్టి పరిస్థితులలో కూడా పోలింగ్ బూత్ ని వదిలి బయటకు వెళ్ళరాదు, ఏదైనా ఘటనలు జరిగే అవకాశం ఉన్న యెడల వెంటనే సమాచారాన్ని కమ్యూనికేషన్ సెట్ ద్వారా పై అధికారులకు, కంట్రోల్ రూమ్ కి సమాచారం అందించాలి. అనంతరం సంబంధిత మొబైల్ రూట్ పార్టీ కానీ, స్ట్రైకింగ్ ఫోర్స్ కానీ, స్పెషల్ ట్రైనింగ్ ఫోర్స్ కానీ, ఫ్లయింగ్ స్క్వాడ్ కానీ, వీ టీమ్స్ వారు వచ్చి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నివారిస్తారన్నారు. పోలింగ్ జరిగే రోజున ఉదయం 6:30 గంటలకల్లా పోలింగ్ బూత్ సిబ్బంది పోలింగ్ బూత్ వద్ద ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవకముందే పోలింగ్ బూత్ చుట్టూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి ఏమైనా అనుమానాస్పదంగా ఉంటే కంట్రోల్ రూమ్ కి సమాచారం అందించాలన్నారు. పట్టభద్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు వరుస క్రమ పద్ధతి ద్వారా జరుగుతాయి కాబట్టి ఎన్నికల ప్రక్రియ కాస్త ఆలస్యంగా నడుస్తుంది. ఆ సమయంలో క్యూ లైన్ లో వేచి ఉన్న ఓటర్లు కాస్త అసహనానికి గురయ్యే అవకాశం ఉంటుంది, అయినను పోలీస్ సిబ్బంది వారితో హుందాగా, మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ, సంయమనం పాటిస్తూ వ్యవహరించాలన్నారు. ఓటర్లను పూర్తిగా తనిఖీ చేసి ఓటర్ స్లిప్ మరియు ప్రభుత్వం ఇచ్చిన ఏదైనా ఒక ఒరిజినల్ గుర్తింపు కార్డును మాత్రమే ఓటర్ తో పాటు పోలింగ్ బూత్ లోపలికి అనుమతించాలన్నారు. రాజకీయ పార్టీల ఏజెంట్స్ ను ఎన్నికల సంఘం వారు ఇచ్చిన గుర్తింపు కార్డులను ధరించి ఉంటేనే పిఓ ఆదేశాల మేరకు పోలింగ్ బూత్ లోపలికి అనుమతించాలి. ఎన్నికల ప్రక్రియ జరుగుతున్నప్పుడు పోటీ చేయుచున్న అభ్యర్థిని, ఎన్నికల సంఘం వారు నియమించిన రెవెన్యూ అధికార సిబ్బందిని, ఎన్నికల అబ్జర్వర్ లను మాత్రమే పిఓకి తెలియజేస్తూ పోలింగ్ బూత్ లోనికి అనుమతించాలి, వారితో పాటు మరెవ్వరిని కూడా అనుమతించరాదు అన్ని పోలింగ్ బూత్ యందు విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల సంఘం వారు మనకు ఇచ్చిన ఎన్నికల విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వర్తించి, విజయవంతంగా పూర్తి చేసి పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్, పోలింగ్ బ్యాలేట్స్ లను తనికీ చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు అడ్మిన్, లక్ష్మీనారాయణ ఏఆర్, డిఎస్పి లు సురేంద్ర రెడ్డి ఎస్బి, నరసప్ప వెస్ట్, కాటమరాజు, విజయ్ శేఖర్ ట్రాఫిక్, మురళీకృష్ణ ఈస్ట్, రవీంద్రారెడ్డి, నందకిషోర్ ఏఆర్, సిఐలు, ఆర్ఐలు మరియు ఎన్నికల విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బంది హాజరయ్యారు.



## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



గుత్తి మార్చి 12 మనం న్యూస్ గుత్తి పట్టణంలోని వసుధ ఫంక్షన్ హాల్ లో 13వ వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుత్తి ఇంచార్జ్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకు ల మధ్య ఏర్పడిన పార్టీ మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని పార్టీ ఆవిర్భావం నుంచి బిసి ,ఎస్సి, ఎస్టి ,మైనార్టీలకు పెద్దపీట వేస్తూన్న మన నాయకుడు జగనన్న నవరత్నాలు ద్వారా ప్రతి ఒక్క ఇంట్లో సంక్షేమ పథకాలు అందిస్తూ అందరి మన్ననలను పొందుతున్న ముఖ్యమంత్రిగా మన జగన్ మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గుంతకల్లు రామలింగప్ప, రామాంజనేయులు , గుత్తి టౌన్ కన్వీనర్ హుస్సేన్ పీరా, మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ సుభాష్ రెడ్డి,రంగస్వామి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య యాదవ్ ,గురు ప్రసాద్ యాదవ్, దస్తగిరి, కౌన్సిలర్లు సర్పంచులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దంపతుల కిడ్నాప్..



అనంతపురం. మార్చి 12మనం న్యూస్ ప్రతినిధి కళ్యాణదుర్గం మండలం దురదకుంట గ్రామానికి చెందిన దంపతుల కిడ్నాప్ సంఘటన ఆదివారం జరిగింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు చేధించి వారిని కాపాడారు. దురదకుంట గ్రామానికి చెందిన భార్యాభర్తలైన హనుమంత రాయుడు, కళావతిలను కిడ్నాప్ చేయడానికి కొందరు దుండగులు రెండు కార్లలో వచ్చి వారిని కిడ్నాప్ చేసి తీసుకువెళ్లినట్లు ఆదివారం మధ్యాహ్నం 12:45 గంటలకు డయల్ – 100 కు సమాచారం అందింది. ఈ విషయం జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప దృష్టికి రావడంతో వెంటనే ' హై అలెర్ట్ ' యాప్ ద్వారా అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలలోని సరిహద్దు పోలీసు అధికారులను అయన అప్రమత్తం చేశారు.వెంటనే పోలీసు అధికారులు రహదారులపైకి చేరుకొని వాహనాల తనిఖీలు కొనసాగించారు. ఈనేపథ్యంలో ముదిగుబ్బ పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్సై హేమంత్ కుమార్ , ఆయన సిబ్బంది కిడ్నాపర్లను పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. రెండు కార్లు సీజ్ చేసి కిడ్నాప్ కు గురైన భార్యాభర్తలకు విముక్తి కల్పించారు. కిడ్నాప్ కు కారణాల కోసం పోలీసులు విచారిస్తున్నారు. ఈ ఘటన ఛేదింపులో కృషి చేసిన ఇరు జిల్లాల పోలీసులను, డయల్ 100, టెక్నికల్ విభాగం సిబ్బందిని జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి అభినందించారు.

## ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బొమ్మనహాల్ మనం న్యూస్, మండల పరిధిలోని ఉద్దేహాల్ గ్రామంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, స్థానిక ఎంపీపీ యు. పద్మ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, సర్పంచులు, నాయకుల నడుమ కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో కనీ విని ఎరుగని మెజారిటీతో అధికారం సాధించిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. అంతేకాకుండా అధికారం చేపట్టినప్పటి నుండి నేటి వరకు ప్రజా సంక్షేమమే, రాష్ట్ర అభివృద్దే ధ్యేయం గా వైయస్సార్ ప్రభుత్వం పని చేసిందన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందిస్తూ ధృడ సంకల్పంతో ముందుకెళ్తున్నారని, ఈ నేపథ్యంలోనే నేడు వైసీపీ పార్టీ ఆవిర్భవించి 12 వసంతాలు పూర్తిచేసుకుని 13 వ వసంతములోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా నేడు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నెమకల్లు సర్పంచ్ పరమేశప్ప, ఉద్దేహల్ మాజీ సర్పంచ్ కోటేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ తిప్పే నాయక్



ధర్మవరం. మార్చి 12 మనం న్యూస్ పట్టణంలో నెలకొల్పబడిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆర్ డి ఓ తిప్పేనాయక్ పరిశీలించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటైన పోలింగ్ కేంద్రాలను అయన పరిశీలించారు. మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతులను అయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరిగే విదంగా సంబంధిత అధికారులు, సిబ్బంది బాధ్యతగా విధులను నిర్వర్తించాలని సూచించారు. ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారుల దేనని అయన గుర్తు చేశారు.నియోజకవర్గంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల విభాగం ఓటర్లకు తాడిమర్రి, ముదిగుబ్బలలోని జడ్పీ హైస్కూళ్లలో రెండు పోలింగ్ కేంద్రాలు, బత్తలపల్లి లో జడ్పీ హైస్కూల్ లో ఒకటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ధర్మవరం జడ్పీ బాలికోన్నత పాఠశాలలో నాలుగు కేంద్రాలు, నెహ్రూ నగర్ మున్సిపల్ యు పి స్కూల్లో రెండు, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొత్తం ఓటర్లు 9,560 మంది ఉన్నారని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు తాడిమర్రిలో జడ్పీ హైస్కూల్, ముదిగుబ్బ జడ్పీ హై స్కూల్,బత్తలపల్లిలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, ధర్మవరంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.పురుషులు 453 మంది, మహిళలు 201 మంది మొత్తం 654 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అయన తెలిపారు.

## మధూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది నుంచి లోకేష్ కుంటుబానికి ఆర్థిక సహాయం



అగలి మార్చి 12 మనం న్యూస్మధూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి బి లోకేష్ నిన్న మధ్యాహ్నం సువర్ణముఖి వంక లో ఈతకు వెళ్లి దురదష్టవశాత్తూ నీళ్లలో మునిగి మరణినించడం జరిగింది విషయం తెలుసుకొన్న పాటశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప మరియు పాఠశాల సిబ్బంది అందరు సంఘటన స్థలానికి చేరుకుని మృతునికి నివాళి అర్పించింది,10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు,

## విధి ఆడిన ఆట.. తడబడిన మాట!





గోరంట్ల మార్చి 12 మనం న్యూస్ పశువుకు వైద్యం చేస్తుండగా యానిమల్ హస్బెండరీ సచివాలయఉద్యోగికి గాయాలైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రోజులాగే పశువు లకు వైద్యం చేస్తున్న ఆ చిరుద్యోగికి ఊహించని పరిస్థితి ఎదురైంది. వివరాల్లోకి వెళ్తే.. ఒంగోలు జిల్లా పీసీపల్లి మండల పరిధిలోని మురుగమ్మి గ్రామ సచివాలయంలో కనిగిరి పట్టణానికి చెందిన షేక్ ఇంతియాజ్ పశు వైద్య సహాయకుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. గ్రామానికి చెందిన ఓ పశుపోషకుడు తన గేదెకు వైద్యం చేయించేందుకు ఈనెల 9వ తేదీ అనగా గురువారం ఇంతియాజ్ ను సంప్రదించాడు. ఇంతియాజ్ వైద్యం చేస్తున్న క్రమంలో గేదె ఒక్కసారిగా కొమ్ము విసరడంతో ఇంతియాజ్ స్వర పేటిక వద్ద తీవ్ర గాయమైంది. అధికంగా రక్తస్రావం కావడంతోపాటు ఇంతియాజ్కు మాట కూడా పడిపోయింది. గ్రామస్తుల సమాచారం మేరకు 108 అంబులెన్సులో కనిగిరి ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఒంగోలు నగరంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు పరిశీలించి ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని, స్థానికంగా కుదరదని చెప్పారు. దీంతో ఇంతియాజు హైదరాబాద్ యశోద హాస్పిటల్లో చేర్పించారు. ఇంతి యాజ పేద కుటుంబం. ఆపరేషన్ చేయడానికి రూ.6 లక్షలకు పైగా ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో ఏం చేయాలో తెలియక తల్లిదండ్రులు మీరావళి,పాశ్చాబి తల్లడిల్లిపోతున్నారు. 'పేదోళ్లమయ్యా.. అంత డబ్బు పెట్టి ఆప రేషన్ చేయించే స్థోమత మాకు లేదు. మా బిడ్డ వైద్యానికి సాయం చేసి ఆదుకోండి' అని దాతలను వేడుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి ఉచితం గా వైద్యం చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారని, కావున మనసున్న మారాజులు జిల్లాలో పనిచేస్తున్న సచివాలయ తోటి మిత్రులకు ఏ హెచ్ ఏ లను శ్రీ సత్య సాయి జిల్లా ఏ హెచ్ ఏ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ బాబాజాన్ కోరారు. ఆర్థిక సహాయం చేసే దాతలు ఫోన్ పే నంబర్ .9912183734 మరియు 9160981410 సంప్రదించి ఆర్థిక సహాయం అందించవచ్చునని బాబాజాన్ తెలిపారు.

## దొంగ ఓట్లు వేయడానికి ఎవరైనా వస్తే అడ్డుకోండి

ధర్మవరం. మార్చి 12 మనం న్యూస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టి డి పి పోలింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహారించాలని ఎవరైనా దొంగ ఓట్లు వేయడానికి వస్తే అడ్డుకోవాలని స్థానిక తెలుగుదేశం నాయకులు పిలుపునిచ్చారు.ఆదివారం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పోలింగ్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ధర్మవరం నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న 12 బూతులకు సంబంధించిన ఏజంట్లు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు పోలింగ్ బూత్ వద్దకు ప్రతి ఒక్క పోలింగ్ ఏజెంట్ విధిగా చేరుకోవాలన్నారు.అక్కడే పోలింగ్ అధికారితో పోలింగ్ ఏజెంట్ నియామక పత్రం తీసుకొని అనంతరం పోలింగ్ అధికారులు నిర్వహించే మాక్ పోలింగ్ ను జాగ్రత్తగా గమనించాలని సూచించారు.




అదేవిధంగా దొంగ ఓట్లు వేయడానికి కొందరు వచ్చే అవకాశం ఉందని అటువంటివారిని గమనించి అడ్డుకోవాలన్నారు.ఓటర్ లిస్ట్ లో ఉన్న వారి ఫేస్ రికగ్నైజ్ చేసుకుని ఓటు వేయడానికి వచ్చిన వారితో ముఖాన్ని సరిపోల్చుకొని ఓటుకు అనుమతించాలన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం, పోలీస్ యంత్రాంగం తగు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసిందన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల పోలింగ్ పై ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, పోలింగ్ సజావుగా సాగేందుకు సహకరించా లన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పురుషోత్తం గౌడ్,నీలయ్య గారి ఫణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసం లేకే ఓట్ల మార్పిడి

అనంతపురం, మార్చి 12 మనం న్యూస్ ప్రతినిధి పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్షాలు పరస్పరం ఓట్ల మార్పిడి చేసుకోవాలని నిర్ణయించడంపై అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పందించారు. ప్రతిపక్షాలకు ఆత్మవిశ్వాసం లేదని, అందుకే మాకు మీరు ఓటు వేయండి..మీకు మేం ఓటు వేస్తాం అని ఒప్పందం చేసుకుంటున్నాయని విమర్శించారు. వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మతో కలసి మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రకటించగానే తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తానని చెప్పిందన్నారు. తీరా పోలింగ్కు ముందు ప్రతిపక్షాల రంగులు బయట పడుతున్నాయన్నారు. ఇన్నాళ్లూ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని చెప్పిన వాళ్లు.. ఇప్పుడు ఎలాగైనా వైసీపీని ఓడించాలంటూ ఓట్ల మార్పిడి అంటున్నారని విమర్శించారు. ఎవరిని మోసం చేయడానికి ఇదంతా? అని ప్రశ్నించారు. చివరకు ఎవరికి వారు వాళ్ల అభ్యర్థులనే మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గెలవాలా? పీడీఎఫ్ అభ్యర్థి గెలవాలా? అన్నది చెప్పుకోకుండా మొదటి ఓటు.. రెండో ఓటు అంటున్నారని విమర్శించారు. ఎన్నికలంటే ధైర్యంగా రావాలని, కానీ ప్రతిపక్షాలకు ఆ ఆత్మవిశ్వాసం లేదని



తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నాయకత్వం పట్ల ప్రజల్లో విశ్వాసం ఉందని.. యువత, మేధావులు ఆలోచించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగులకు న్యాయం చేసే బాధ్యత తమ ప్రభుత్వానిదని ఆయన చెప్పారు.

## తాడిపత్రి కోర్టు సివిల్ జడ్జిగా కురబలకోట రైతు బిడ్డ..!!



కురబలకోట, మార్చి 12, మనం న్యూస్: కురబలకోట మండలం అడవిపల్లెకు చెందిన ముదివేటి చంద్రశేఖర్ రెడ్డి అనంతపురం జిల్లా తాడిపత్రి కోర్టు జడ్జిగా నియమితుల య్యారు. ఇదివర లో ఇతను వివిధ కోర్టులలో స్టెనోగ్రాఫర్ గా ఉండి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. కురబల కోట మండలం నుండి తొలి జడ్జిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇతను పదో తరగతి వరకు స్థానికంగా ఉన్న కురబలకోట జడ్పీ హైస్కూల్లో చదివారు. ఆతర్వాత మదనపల్లె బీటీ కళాశాలలో డిగ్రీ చదివారు. ఇతను షార్ట్ హ్యాండ్, టైప్ రైటింగ్ లో లోయర్, హైయ్యర్ మదనపల్లె పట్టణంలో పాసయ్యారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఎల్ఎల్ బీ ఆతర్వాత ఎల్ఎల్ఎం పీజీ చేశారు. మదనపల్లెలో సీనియర్ లాయర్ మద్దిరెడ్డి వద్ద ఐదేళ్లు స్టెనో గ్రాఫర్ గా పనిచేశారు. ఆతర్వాత 2006లో కర్నూలు జిల్లా నుండి స్టెనో గ్రాఫర్ గా ప్రభుత్వ సర్వీసులో చేరారు. కర్నూలు, నంద్యాల కోర్టులలో 16 ఏళ్లుగా స్టెనో గ్రాఫర్ గా పనిచేశారు. ఆ తర్వాత జడ్జి నియామకాలకు ఏపీ హైకోర్టు నోటిఫికేషన్ జారీ చేయడంతో జూనియర్ సివిల్ జడ్జిగా ఇటీవల ఎంపికయ్యారు. తొలి పోస్టింగ్ తాడిపత్రి కోర్టు సివిల్ జడ్జిగా నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టినట్లు ఆదివారం ఆయన వెల్లడించారు. మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దండు మారెమ్మా.. చల్లంగా చూడమ్మా..!!



కురబలకోట, మార్చి 12, మనం న్యూస్: మండలంలోని ముదివేడు దండు మారెమ్మ తిరుణాల సందర్భంగా జడ్పీటీసీ బైసాని జ్యోతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి సారెను సమర్పించారు. మండల ప్రజలు సుభిక్షంగా సుఖ శాంతులతో బాగుండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కురబలకోట రాజశేఖర్, యువ నాయకులు శెట్టి భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం



తిరుపతి, మార్చి 12, మనం న్యూస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భగా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కార్యాలయంలో ఘనంగా సంబరాలు చేసుకొన్నారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఎంపీ గురుమూర్తి పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్రలు, కుతంత్రాలకు ఎదురొడ్డి రాజన్న రాజ్యమే లక్ష్యంగా ప్రజా సంక్షేమం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్భవించిందని సంక్షేమ పాలన అందిస్తూ ప్రతిపక్షాల కుట్రలను, సవాళ్ళని అదిగమిస్తూ బడుగు బలహీన వర్గాలకి రాజ్యాధికారం కల్పిస్తూ నేటితో 12 వసంతాలు పూర్తి చేసుకొని 13వ వసంతం లోకి అడుగెడుతున్న సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి కి మరియు పార్టీ నాయకులకు,కార్యకర్తలకు శుభకాంక్షలు తెలియజేసారు. మరో 30 సంవత్సరాలపాటు ఇదే సంక్షేమ పాలన కొనసాగాలని ఆకాంక్షిస్తున్న అని ఆయన అన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు జై జగన్ నినాదాలతో హోరెత్తించారు.

## మిథున్ రెడ్డి గారూ...! చర్చలకు మేము సిద్ధం

### - టీడీపీ నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి, మార్చి 12, మనం న్యూస్: రాజంపేట పార్లమెంటు సభ్యులు, వైసీపీ నేత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో తాము చర్చలకు సిద్ధంగా ఉన్నామని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం బాధ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీ ఆర్ భవన్ లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన యువగళం పాదయాత్రలో అభివృద్ధి గురించి మంత్రి పెద్దిరెడ్డి కుటుంబానికి సవాల్ విసిరితే ప్రజాస్వామ్య బద్ధంగా స్వీకరించకుండా అనుచరులచే విమర్శలు చేయిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాపాల పెద్దిరెడ్డి, పాపాల మిధున్ రెడ్డి అంటే వారిని వ్యక్తిగతంగా దూషించినట్లు కాదని... రాష్ట్రంలో ఉన్న వైసీపీ పరిస్థితిని ఉద్దేశించి నారా లోకేష్ ఆ వ్యాఖ్యలు చేశారన్నారు. నారా లోకేష్ చేసిన సవాల్ కేవలం అభివృద్ధికి సంబంధించినది మాత్రమే అన్నారు. అయితే పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ఇది అర్థం చేసుకోకుండా నారా లోకేష్ ను, టీడీపీ శ్రేణులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్య పద్దతులకు విరుద్ధమన్నారు. నారా లోకేష్ తన యువగళం పాదయాత్ర మార్గంలో చర్చలకు రావాలని పెద్దిరెడ్డి కుటుంబానికి సవాల్ విసిరితే... మిథున్ రెడ్డి మాత్రం తంబళ్లపల్లెకు రావాలని ప్రతి సవాల్ విసిరడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నారా లోకేష్ యువగళం మార్గం మార్చి తంబళ్లపల్లెకు ఎలా పోతారన్నారు. పాదయాత్ర మార్గంలో అభివృద్ధిపై తాము ఇప్పటికీ చర్చలకు సిద్ధమన్నారు. శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు రెండు రోజులు విరామం ప్రకటించారని... ఆ తరువాత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో తాము చర్చలకు స్వాగతిస్తామన్నారు. చర్చలు ప్రజాస్వామ్యబద్ధంగా సామరస్య పూర్వకంగా జరగాలే తప్ప... ఒకరిపై ఒకరు రెచ్చగొట్టే విధంగా ఉండకూడదన్నారు. సుమారు నాలుగేళ్ల వైసీపీ పాలనలో వారు చేసిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు వచ్చిన పరిశ్రమలనే తాము తెచ్చినట్లు వైసీపీ నేతలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. వైసీపీ హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ఏ పరిశ్రమలు తెచ్చారో వివరంగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చెప్పాలన్నారు. అభివృద్ధి గురించి కాకుండా వ్యక్తిగత సవాళ్లు విసురుతూ రెచ్చగొట్టడం మంచిది కాదన్నారు. చర్చలకు వారు సిద్ధమైతే పది మంది అనుచరులతో వారు వస్తే ప్రజాస్వామ్య బద్ధంగా మాట్లాడి... వారికి సకల మర్యాదలు చేసి పంపుతామని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. నారా లోకేష్ గురించి వైసీపీ నేతలు అనవసర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఇక సోమవారం జరిగే శాసనమండలి ఎన్నికల కోసం వైసీపీ నేతలు శ్రీకాళహస్తిలో ఓటర్లకు డబ్బు పంపిణీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉపాధ్యాయులకు రూ.5వేలు, పట్టభద్రులకు రూ.500 వంతున అధికార పార్టీ పంపిణీ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. శ్రీకాళహస్తి మండలం ఎంపేడులో ఒకే ఇంటి చిరునామాతో 11 దొంగ ఓట్లు ఉన్నట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా పట్టభద్రులకు సంబంధించి 2వేలకు పైగా దొంగ ఉన్నట్లు ఆయన ఆరోపించారు. ఈ దొంగ ఓట్లపై తాము ఎన్నికల కమిషనుకు ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు. ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

అనంతపురం, మార్చి 12 మనం న్యూస్ ప్రజల సంక్షేమమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి అనేక కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొంటూనే వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రయాణం సాగిందని చెప్పారు. ప్రజలను మాత్రమే తాము నమ్ముకున్నామని.. 12 ఏళ్లుగా పార్టీ వెన్నంటే సాగుతున్న నాయకులు, కార్యకర్తలకు వైసీపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం తర్వాత నుంచి ఎన్ని కష్టాలు వచ్చినా నాయకులు, కార్యకర్తలు జగన్కు అండగా నిలబడ్డారని, అందువల్లే ఈ రోజు క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా ఉందన్నారు. తండ్రి ఆశయ సాధన కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన జగన్మోహన్రెడ్డి.. తండ్రి కంటే ఒక అడుగు ముందుకు వేసి ఈ రోజు సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. పరిపాలనలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చెబితే ప్రతిపక్ష పార్టీలు అవహేళన చేశాయని, కానీ వైఎస్ఆర్ అందరికీ పథకాలు చేరువ చేసి చూపించారని తెలిపారు. తండ్రి అడుగు జాడల్లోనే జగన్మోహన్రెడ్డి నడుస్తున్నారని, రాష్ట్రంలో భవిష్యత్ తరాలకు మంచి చేయడమే తమ లక్ష్యమన్నారు.పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేలా విద్యారంగంలో సంస్కరణలు తెచ్చామన్నారు.

ఇళ్లు లేని వాళ్లు ఉండకూడదన్న లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి పట్టాలు అందించామన్నారు. జగనన్న కాలనీల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు.మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. సచివాలయ వ్యవస్థతో ప్రజల ముంగిటకే పథకాలు చేరుస్తున్నామన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సాధించిన ఘనత వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతుందని చెప్పారు. మూడున్నరేళ్లలో దేశంలోనే ఏపీని ఆదర్శంగా తీర్చిదిద్దామని, భవిష్యత్లో మరింత సంక్షేమం, అభివృద్ధి సాధిస్తామని చెప్పారు.



# బెంగళూరు టీడీపీ ఫోరం ఆధ్వర్యంలో పట్టభద్రుల సమావేశం విజయవంతం

మడకశిర,మార్చి 12,మనంన్యూస్: బెంగళూరులో మడకశిర,బెంగళూరు టిడిపి పోరం ఆధ్వర్యంలో శనివారం బెంగళూరుజూా నిర్వహించిన పట్టభద్రులు, టిడిపి యువత విశృత స్థాయి సమావేశం జయప్రదం కావడం పట్ల మడకశిర టిడిపి శ్రేణుల్లో ఆనందానికి అవదులేలేక పోవడం విశేషం.బెంగళూ రులోని నాగసంద్ర జెడిఎస్ పార్టీ కార్యాలయంలో మడకశిర నియోజకవర్గంనకు చెందిన పట్టభద్రులు ఉపాధి కోసం బెంగళూలో నివాసం ఉంటున్న వారితో టిడిపి పోరం సమావేశంనకు ముఖ్య అథితులుగా మడకశిర మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జీ మద్దనకుంట ఈరన్న,రాష్ట్ర బిసి సాధికారత వక్కలిగ కన్వీనర్ విఎం పాండురంగప్ప, దాసరహళ్లి స్థానిక జనతాదళ పార్టీకి చెందిన ఎమ్మెల్యే మంజునాథ్ తదితరులు హాజరయ్యారు.సమావేశంలో తొలుత టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్,కన్నడ సినీ హీరో పునీత్ రాజ్ కుమార్,ఇటీవలే గుండెపోటుతో మృతి చెందిన సినీ హీరో నందమూరి తారకరత్న చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళు అర్పించారు.అనంతరం ఈరన్న మాట్లాడుతూ ఇదేనెల 13న సోమవారం జరగనున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి మద్దతు అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతనిచ్చి మీ అమూల్యమైన ఓటు వేసి,వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా ఆయన



అభ్యర్థించారు.మడకశిర బెంగళూరు టిడిపి పోరం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్నతొ పాటు,దాసరహళ్లి జెడిఎస్ ఎమ్మెల్యే మంజునాథ్,రాష్ట్ర బిసి సాధికారత వక్కలిగా కన్వీనర్ తదితరులకు శాలువా కప్పి,పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పోరం నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఈరన్న నాయకత్వంలో పార్టీ బలోపేతనికి తమవంతు బాధ్యతగా పాటుపడుతామని హర్షధాన్యలమధ్య ప్రకటించారు.మడకశిర నియోజకవర్గంనకు చెందిన పట్టభద్రులు టిడిపి మద్దతు ఎమ్మెల్సీ అబ్యార్థి రాంగోపాల్ రెడ్డి విజయానికి బాధ్యతగా పాటుపడుతమని వారు తెలిపారు.ఈ సమావేశంలో శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి రవిభూషణ్,రైతుసంఘం కార్యదర్శి ఉగ్రనరసింహ, మడకశిర మాజీ ఎంపీపీ అశ్వర్థరామప్ప,మాజీ మున్సిపల్ చైర్మన్,మాజీ కౌన్సిలర్ గోపాలప్ప,టిడిపి యువ నాయకుడు డాక్టర్ సునిల్ కుమార్,నాయకులు బిఎల్ఆర్ బ్రిక్స్ యజమాని వీరక్యతరాయ,పుల్లీకుంట జయరామప్ప,హనుమంతరాయ,క్రిష్టప్ప,కెంచప్ప,శివకుమార్(బుజ్జి),తదితరులు బెంగళూరు పోరం నాయకులు,పట్టభద్రులు పాల్గొన్నారు.

